# JAWAHAR BHARATI DEGREE COLLEGE

**KAVALI - 524 201.**



## REPORT OF ACADEMIC ACTIVITIES & OTHER PROGRAMMES FOR THE YEAR : 2024-2025




*As per the directions of the CCE, Jawahar Bharati Degree College Management and the V.S.U. Academic Calendar, we have undertaken various activities for the year 2024-25. Several programmes regarding different academic, sociological and motivation were conducted successfully. We thank the management, teaching and non-teaching staff members for actively helping us in this regard. Also, we express our appreciation and gratitude to the student community for their participation.*

JAWAHAR BHARATI DEGREE COLLEGE
Sri PSR Nellore Dt.
KAVALI

P. Subrahmanyam Naidu

***Principal***

**Dr. P. Subrahmanyam Naidu**

# JAWAHAR BHARATI DEGREE COLLEGE – KAVALI

## REPORT OF ACADEMIC ACTIVIES AND OTHER PROGRAMMES FOR THE YEAR 2024-2025

As per the directions of the CCE, Jawahar Bharati Degree College Management and the V.S.U. Academic Calendar, we have undertaken various activities for the year 2024-25. Several programmmes regarding different academic, sociological and motivation were conducted successfully. We thank the management, teaching staff members and non-teaching staff members for actively helping us in this regard. Also, we express our appreciation and gratitude to the student community for their participation.

\-      **- Principal**

# ప్రిన్సిపాల్ వార్షిక నివేదిక
# 2024-25

ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు!

అప్పుడే మన విద్యాసంస్థ 74 వసంతాలు పూర్తి చేసుకుంది. ఒక సదాశయంతో, మానవ వికాసానికి దోహదపడే మహోన్నత లక్ష్యాలతో 1951లో 92 మంది విద్యార్థులతో ప్రారంభమైన జవహర్ భారతి కళాశాల ఎన్నో వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యావకాశాలు, వందలమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ప్రాంగణమయి ప్లాటినం జూబ్లీ దిశగా పరుగెడుతోంది.

NAAC చేత 'A' గ్రేడును, UGC చేత CPE స్టేటస్‌ను పొందిన సంస్థ మన కళాశాల. మన దగ్గర విద్యనభ్యసించే విద్యార్థినీ విద్యార్థులు గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన పేదవారు. అలా మన నుండి తయారైన వేలమంది ఉత్తమ పౌరులుగా రూపొంది సమాజాభివృద్ధికి తోడ్పడుతూ జీవనం సాగిస్తున్నారు.

2024-25 విద్యా సంవత్సరానికిగాను కళాశాల 13.06.2024న పున:ప్రారంభం అయింది. ద్వితీయ, తృతీయ డిగ్రీ విద్యార్థులకు 01.07.2024 నుండి తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆన్-లైన్ అడ్మిషన్లు 02.07.2024 నుండి ప్రారంభమయి, 12.08.2024 నుండి తరగతులు ఆరంభమయ్యాయి.

మన కళాశాలలో ఎయిడెడ్ స్ట్రీమ్ కింద B.Sc. Honours (Botany) , B.Sc. Honours (Physics) మరియు B.A. Honours (Political Science) కోర్సులు, అలాగే సెల్ఫ్ ఫైనాన్స్ స్ట్రీమ్ కింద B.Sc. Honours (Computer Science), B.Sc. Honours (Dairy Science), B.Com Honours (Computer Applications), B.Voc. Honours (Commercial Aquaculture & Fisheries) కోర్సులను నిర్వహిస్తున్నాము.

మన కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 533 మంది కోర్సుల వారీగా చూసినట్లయితే బి.యస్సీ. కోర్సులలో మొత్తం 365 మంది, బి.ఎ.లో 51 మంది, బి.కామ్‌లో 117 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సామాజిక వర్గాలపరంగా అయితే షెడ్యూల్డు కులాలు 217 మంది షెడ్యూల్డ్ తెగల వారు 72 మంది, వెనుకబడిన తరగతుల వారు 197 మంది, ఇతర కులాల వారు 47 మంది విద్యనభ్యసిస్తున్నారు. మన కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సంఖ్య 27, అధ్యాపకేతర సిబ్బంది సంఖ్య 35.

**1. ప్రార్థనా కార్యక్రమం:**

ఈ విద్యాసంవత్సరంలో ప్రతిరోజు ఉదయం 9.50 నుండి 10.00ల వరకు విద్యార్థినీవిద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సమావేశమై ప్రార్థనా కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్రమంలో తొలుతగా విశ్వోదయ గీతం ఆలపించబడుతుంది. అనంతరం ప్రతిరోజు ఒక విద్యార్థి ఆ రోజుకు సంబంధించిన ముఖ్యమైన వార్తావిశేషాలను చదవడం జరుగుతుంది. తదనంతరం విద్యార్థులకు అవసరమయ్యే ముఖ్యమైన కళాశాల సమాచారాన్ని, నోటీసులను ప్రిన్సిపాల్ డా॥ పి.సుబ్రహ్మణ్యం నాయుడుగారు తెలియపరుస్తారు. చివరగా జాతీయగీతం ఆలపించడంతో ప్రార్థనా కార్యక్రమం ముగుస్తుంది. పై కార్యక్రమంలో తోడ్పాటు, సహకారం అందించిన కళాశాల లైబ్రేరియన్ డా॥ డి.వెంకటరావుకు, విద్యార్థులైన టోనీ, టైటస్, సుధలకు అభినందనలు.

**2. అంతర్జాతీయ యోగా దినోత్సవం:**

తే 21.06.2024న 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' సందర్భంగా 'డా॥డి.ఆర్.ఇండోర్ స్టేడియం' లో ఉదయం 6.00 గంటలకు 'యోగా' కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సంవత్సరం ఈ 'యోగా డే' యొక్క 'మోటో' 'యోగాతో మహిళా సాధికారికత'. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక-అధ్యాపకేతర సిబ్బంది, ఉమెన్ సెల్ కో-ఆర్డినేటర్ శ్రీమతి వి.వసుంధరాదేవి, కో-కన్వీనర్ డా॥ టి.విశాలాక్షి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

**3. డా॥.డి.ఆర్. జయంతి కార్యక్రమం:**

డా॥.డి.ఆర్.గారి 95వ జయంతిని పురస్కరించుకొని 04.07.2024న ఉదయం గం.8.30ని॥లకు కళాశాలలోని 'రుతురంగ్' గార్డెన్‌లో జె.బి.టి.ఎ. ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ శ్రీ దొడ్ల వినయకుమార్‌రెడ్డిగారు, వారి సతీమణి శ్రీమతి లక్ష్మీ వినయకుమార్‌రెడ్డిగారు డి.ఆర్.గారి స్మారక స్తూపానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కళాశాలలోని కంటింజెంట్ స్టాఫ్‌కు వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి.సుబ్రహ్మణ్యం నాయుడుగారు, యస్.ఎఫ్.సి. డైరెక్టర్ డా॥ ఆర్.మాల్యాద్రిగారు, జె.బి.టి.ఎ. బాధ్యులు డా॥ పి.ప్రసాద్‌రెడ్డిగారు, డా॥ డి.వెంకటరావుగారు, డా॥ టి. విశాలాక్షిగారు మరియు అధ్యాపక-అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**4. వి.యస్.యు అఫిలియేషన్ టీమ్ సందర్శన:**

తే 08.07.2024న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అఫిలియేషన్ టీమ్ 2024-25 విద్యా సంవత్సరానికి గాని సందర్శించడం జరిగింది. ఈ టీమ్‌లో కావలి పి.జి. సెంటర్ ఆచార్యులు ప్రొ॥ సి.హెచ్. శ్రీనివాసరావు, ప్రొ॥ పి. శ్రీనివాస్‌గార్లు కళాశాలలోని వసతులను, సదుపాయాలను ప్రయోగశాలలను, గ్రంథాలయాన్ని, తరగతి గదులను, క్రీడామైదానాన్ని, ఇ-క్లాసు రూమ్‌లను

పరిశీలించారు.

### 5. డెంగీ జ్వరంపై అవగాహనా సదస్సు:

తే 16.07.2024న డెంగీ జ్వరంపై కళాశాలలోని విద్యార్థినీ-విద్యార్థులకు, అధ్యాపక-అధ్యాపకేతర సిబ్బందికి అవగాహనా సదస్సు నిర్వహించాము. ఈ వ్యాధి సోకకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు, పరిసరాల పరిశుభ్రత గురించి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి. సుబ్రహ్మణ్యం నాయుడుగారు, శ్రీమతి వి. వసుంధరాదేవిగారు అవగాహన కల్పించారు.

### 6. వి.యస్.యు. ఉపకులపతి కళాశాల సందర్శన:

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ॥ యస్. విజయ భాస్కరరావుగారు కళాశాలను 26.07.2024న సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ డిపార్ట్‌మెంట్లు, ప్రయోగశాలలు, స్విమ్మింగ్‌పూల్, డి.ఆర్.ఇండోర్ స్టేడియం మరియు క్రీడామైదానాన్ని సందర్శించడం జరిగింది.

### 7. అకడమిక్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం:

తే 30.07.2024న అకడమిక్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా విశ్వోదయ అకడమిక్ అడ్వైజర్ అయిన డా॥ జె. కృష్ణప్రసాద్‌బాబుగారు విద్యార్థులకు ఉన్నత చదువులు అభ్యసించడానికి, ఉపాధి అవకాశాల ఎంపికకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

### 8. జాతీయ హస్తకళా దినోత్సవం:

జాతీయ హస్తకళా దినోత్సవం సందర్భంగా 07.08.2024న కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడమైనది. మన సాంప్రదాయిక దుస్తులు ధరించి సిబ్బంది హాజరైనారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసినట్లయితే మన చేనేత హస్త కళలకు చేయూతనిచ్చిన వారమౌతామని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి. సుబ్రహ్మణ్యం నాయుడుగారు ఈ సందర్భంగా తెలియజేశారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### 9. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు:

78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జవహర్ స్క్వేర్‌లో ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైనవి. ఈ వేడుకలకు ముఖ్య అతిథి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా॥ కె.రాజగోపాల రెడ్డిగారు హాజరై తమ విలువైన సందేశాన్ని అందించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా॥ పి. ప్రసాద్ రెడ్డిగారు, విశ్వోదయ రెక్టార్ శ్రీ డి. వినయకుమార్ రెడ్డిగారు, యన్.సి.సి. క్యాడెట్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**10. జాతీయ అంతరిక్ష దినోత్సవం:**

జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగా 23.08.2024న శుక్రవారం జరుపుకున్నాము. ఆగష్టు 23వ తేదీన చంద్రయాన్-3 విక్రమ్ లాండర్ సేఫ్‌గా చంద్రుని దక్షిణ ధృవంలో ల్యాండ్ అయిన సందర్భంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని భౌతికశాస్త్ర అధ్యాపకులు డా॥ సి.వి. సుబ్బారావుగారు తెలియజేశారు.

**11. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం:**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శంకరన్ హాల్‌లో డా॥ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెరిట్ స్టూడెంట్ కౌన్సిల్ నిర్వహణలో ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రిన్సిపాల్‌గారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించి దేశంలోనే అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి వరకు వెళ్ళారని తెలిపారు.

**12. ఓరియంటేషన్ ప్రోగ్రామ్:**

2024-2025 విద్యాసంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులందరికి 01.10.2024న శంకరన్ సెమినార్ హాల్‌లో ఒక గెట్ టు గెదర్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌గారు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సదుపాయలైన NSS, Swimming Pool, NCC, Sports, Indoor Stadium, Outdoor Track, Library, Laboratories మొదలైన వాటి గురించి PPT ద్వారా విద్యార్థులకు తెలియజేశారు.

**13. వరద బాధితులకు వితరణ:**

ప్రకృతి విపత్తు వరద బీభత్సం కారణంగా విశ్వోదయ విద్యాసంస్థలు సంయుక్తంగా సి.యం. రిలీఫ్ ఫండ్‌కు 17.10.2024న స్థానిక యం.ఎల్.ఎ. శ్రీ డి. వెంకట క్రిష్ణారెడ్డిగారి ద్వారా 1 లక్ష రూపాయలు విరాళం సేకరించి అందించడమైనది.

**14. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం:**

01.11.2024న ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించడమైనది. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం ఫలితంగా ఆంధ్రరాష్ట్రం అవతరించినదని, కావున ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నామని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులందరికి తెలియజేసి, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**15. యమ్.యల్.ఎ. గారికి సన్మాన కార్యక్రమం:**

కావలి నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిగారు మన కళాశాల పూర్వ విద్యార్థి కావడం, పూర్వ అధ్యాపకుడు కావడం మన అదృష్టమని ప్రిన్సిపాల్‌గారు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, చిన్నతనం నుండి ఎన్నో కష్టాలుపడి ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. సుధాకర్‌రెడ్డిగారు అధ్యక్షత వహించగా, విశ్వోదయ రెక్టార్ శ్రీ డి. వినయకుమార్ రెడ్డిగారు ఎమ్మెల్యే గారిని సన్మానించారు.

**16. మాదక ద్రవ్యాలు మరియు సోషల్ మీడియా వినియోగంపై అవగాహన సదస్సు:**

సి.సి.ఇ. విజయవాడ వారి ఆదేశాల మేరకు జవహర్ భారతి కళాశాలలో మాదకద్రవ్యాలు మరియు సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో కావలి డి.యస్.పి. శ్రీధర్ గారు, గ్రామీణ సి.ఐ. రాజేశ్వరరావుగార్లు తమ సందేశాలను తెలిపారు.

**17. జాతీయ విపత్తు స్పందన దళం అవగాహన సదస్సు:**

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో శనివారం (23.11.2024) జాతీయ విపత్తు స్పందన దళం (NDRF) వారిచే కమ్యూనిటీ అవేర్‌నెస్ మరియు ప్రిపేర్‌డ్‌నెస్ (Preparedness) కార్యక్రమం శంకరన్ సెమినార్ హాల్‌లో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో NDRF సభ్యులు రాజీవ్ ధారిపా, సందీప్‌కుమార్ రెడ్డి పాల్గొని తుఫాను, భూకంపాలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు ముందస్తు చర్యల గురించి అవగాహన కల్పించారు.

**18. రంగవల్లుల పోటీ కార్యక్రమం:**

సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని 08.01.2025న విద్యార్థినులకు 'రంగవల్లుల' పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో దాదాపు 10 టీమ్‌లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. రంగవల్లులనేవి మన తెలుగు సంస్కృతి వారసత్వ చిహ్నాలని, వాటిని కొనసాగించాలని రెక్టార్ శ్రీ దొడ్ల వినయకుమార్‌రెడ్డి గారు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు శ్రీమతి దొడ్ల లక్ష్మీ వినయకుమార్‌రెడ్డిగారి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

**19. ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రామ్:**

09.01.2025న సంక్రాంతి సంబరాలలో భాగంగా 'ఫుడ్ ఫెస్టివల్' ప్రోగ్రాంను కళాశాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు.

## 20. స్వచ్ఛఆంధ్ర–స్వచ్ఛ దివస్ పరిశుభ్రతా కార్యక్రమం:

15.02.2025న ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన పిలుపు మేరకు కళాశాల విద్యార్థినీవిద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమావేశమై సంబంధిత నినాదాలు ఇచ్చి 'పరిశుభ్రతపై' ప్రతిజ్ఞ చేశారు.

## 21. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు అవగాహన కార్యక్రమం:

05.03.2025న కమ్యూనిటీ సర్వీస్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు సోషియో ఎకనామిక్ సర్వే, లాగ్ బుక్, ప్రాజెక్ట్ రిపోర్ట్ మొదలైన వాటిని గురించి శ్రీమతి వి. వసుంధరాదేవిగారు వివరించారు.

## 22. అంతర్జాతీయ మహిళా దినోత్సవం:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 08.03.2025న కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించారు. 2025 సం॥ 'ఉమెన్స్ డే థీమ్' ఆగ్జిలరేట్ యాక్షన్ ప్రకారం మహిళలందరు ఉన్నత విద్య నభ్యసించి విద్యారంగంలో, వైద్య రంగంలో, పారిశ్రామిక రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి అని శ్రీమతి వి. వసుంధరాదేవిగారు తెలిపారు. మహిళా సిబ్బంది, విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 23. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం:

15.03.2025న స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్' ను ఎలా క్రమ క్రమంగా తగ్గించుకోవాలి, దాని ద్వారా పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలి అనే విషయంపై ప్రిన్సిపాల్గారు సిబ్బందికి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ఆవరణంలో ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను సేకరించి కావలి పురపాలక సంఘం డంపింగ్ యార్డుకు తరలించడం జరిగింది.

## 24. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 3వ శనివారం 19.04.2025న కళాశాలలో నిరుపయోగంగా ఉన్న ఈ–వేస్టేజ్ను సేకరించి కావలి డంపింగ్ యార్డుకు పంపించడమైనది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి. సుబ్రహ్మణ్యం నాయుడుగారు ప్రసంగిస్తూ నిరుపయోగంగా ఉన్న వస్తువులను నిలువచేసుకొన్న యెడల వచ్చే అనర్థాలను, అనారోగ్యాన్ని వివరించారు.

**25. సాంవత్సరిక క్రీడా వార్షికోత్సవం:**

సాంవత్సరిక క్రీడా వార్షికోత్సవం 19.04.2025న శంకరన్ హాల్‌లో అట్టహాసంగా జరుపుకున్నాము. దీనికి మన పూర్వ విద్యార్థి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అయిన డా॥ నూకసాని బాలాజీగారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ భారతి ఆశయాలను, ఆదర్శాలను అందిపుచ్చుకొని మన కళాశాల గురువులు నేర్పిన గొప్ప లక్షణాలను అన్వయించుకొని జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎదిగామని తెలియజేశారు. ప్రతిభ కనపరచిన క్రీడా విద్యార్థులకు, కో-కర్రికులర్ యాక్టివిటీస్‌లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు.

**26. ఉద్యోగ విరమణ:**

దాదాపు 30 సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలకు సేవలు అందించి ఉద్యోగ విరమణ గావించిన డా॥ కె. రాజగోపాల రెడ్డి (ప్రిన్సిపాల్), డా॥ జె. కృష్ణ ప్రసాద్‌బాబు (Head of the Department, History), డా॥ ఎ. విశ్వనాథ్‌రెడ్డి (Head of the Department, Physics) డా॥ ఆర్. మాల్యాద్రి (ప్రిన్సిపాల్), శ్రీ పి. భాస్కర రావు (Head of the Department, Hindi) గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారి శేషజీవితం ఆనందమయంగా గడవాలని, గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

మానవాళి శ్రేయస్సు కోరే జవహర్ భారతి లాంటి విద్యాసంస్థలను కాపాడుకోకుంటే శాశ్వతంగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచివుంది. కాబట్టి ప్రతిఒక్కరు చిత్తశుద్ధితో పనిచేసి సంస్థను ప్రగతి మార్గంలో పయనించే దిశగా మనం ముందుకు సాగాలి. విశ్వోదయ వ్యవస్థాపకులు డా॥ దొడ్ల రామచంద్రారెడ్డిగారి స్ఫూర్తితో పనిచేసే విశ్వోదయ రెక్టార్ శ్రీ దొడ్ల వినయకుమార్ రెడ్డిగారు, కళాశాలను క్రమశిక్షణతో నడిపించే కరస్పాండెంట్ శ్రీ వి. సుధాకర్‌రెడ్డిగారు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమిష్టి సహకారం ఉన్నందువల్లనే ఈ విద్యా సంవత్సరం కూడా విజయవంతం అయ్యిందనే భావిస్తూ ఇందుకు సహకరించిన ప్రతి మంచి మనస్సుకు హృదయపూర్వక ధన్యవాదాలు.

**డా॥. పి. సుబ్రహ్మణ్యం నాయుడు**
**ప్రిన్సిపాల్**